క్లుప్తంగా

శాకంబరీ దేవిగా జామి యల్లారమ్మ



శాకాంబరీ దేవిగా దర్శనమిస్తున్న యల్లారమ్మ తల్లి

జామి: ఉత్తరాంధ్రలో ఎంతో ప్రసిద్ధి గాంచిన జామి యల్లారమ్మ ఆలయంలో అమ్మవారు శాకంబరీ దేవిగా బుధ వారం దర్శనమిచ్చారు. ఆషాడమాసం సందర్భంగా దేవదాయశాఖ ఆధ్వర్యంలో అమ్మవారిని భక్తులు వివిధ రకాల కూరగాయలతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు.

ఎరువుల పంపిణీ



రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ నరసింహనాయుడు

జామి: మండలంలోని చింతాడ గ్రామ రైతు సేవా కేంద్రంలో సర్పంచ్ అప్పాన సుబ్రహ్మ ణ్యం, ఎంపీటీసీ పాడిపిరెడ్డి నర సింహ నాయుడు ఆధ్వ ర్యంలో రైతులకు బుధవారం ఎరువులు పంపిణీ చేశారు. రైతు సేవా కేంద్రా నికి డీఏపీ 250, యూరియా 250 బస్తాలు వచ్చాయని వీఏఏ స్వాతి తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీలు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సం బంధించి ఎరువుల కొరత లేకుండా అధికారు లు చర్యలు తీసుకోవాలన్నా రు. కార్యక్రమం లో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ తనిఖీలు



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండ లంలోని బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డీఎంహెచ్ఓ భాస్కరరావు బుధవారం ఆక స్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు పరిశీలించిన అనంతరం వైద్యాధికారి అనిల్‌కు మార్‌తో మాట్లాడారు. పీహెచ్ సీలో అం దిస్తున్న వైద్యసేవలు, ఓపీ నమోదు, ఎలాంటి అనారోగ్య సమస్యలతో ఎక్కువ మంది ఆస్ప త్రికి వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు సక్రమంగా వైద్యసేవలందించాలని సూచిం చారు.

విద్యార్థినులకు వైద్యపరీక్షలు



కేజీబీవీలో విద్యార్థినులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి సీతల్‌వర్మ

కొత్తవలస: మండల కేంద్రంలోని కస్తుర్బా గాం ధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ), సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థి నులకు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి సీతల్‌వర్మ ఆధ్వ ర్యంలో బుధవారం వైద్యపరీక్షలు చేశారు. వైద్యసిబ్బంది విద్యార్థినుల బరువు, ఎత్తును పరిశీలించడంతో పాటు వివిధ వైద్యపరీక్షలు చేసి, ఆరోగ్యసూత్రాలు వివరించారు. పౌష్టి కాహారం తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించా లని సూచిం చారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బం ది పాల్గొన్నారు.

పురిటిపెంటలో పారిశుద్ధ్య పనులు



వీధి కాలువలో పూడిక తీస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

గజపతినగరం: మండలంలోని పురిటిపెంట గ్రామం న్యూకాలనీలో పంచాయతీ ఇన్‌చార్జి ఈఓ ఎం.రమణ బుధవారం పారిశుద్ధ్య పను లు చేయించారు. వీధి కాలువల్లో పూడిక,చె త్తను పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమలు వృ ద్ధి చెందకుండా చర్యలు తీసుకుంటున్నామని ఇన్‌చార్జి ఈఓ తెలిపారు.

వాడుకున్నారు... వదిలేశారు

- ఎన్నికల విధులకు సంబంధించి పారితోషకం కోసం ఎదురు చూపులు
- బీఎల్‌ఓలకు రూ.8 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.5 వేలు మాత్రమే చెల్లింపు
- తీవ్ర మనోవేదనలో తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు



ఎన్నికల విధుల పారితోషకాలు ఇప్పించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు(ఫైల్)

చీపురుపల్లి: ఒక రోజు కాదు రెండు రోజులు కాదు ఏకంగా రెండు నెలల పాటు సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వర్తించారు. రాత్రి, పగలు తేడా లేకుం డా తహసీల్దార్ చెప్పిన ప్రతి పనీ చేశా రు. ఎన్నికల షెడ్యూల్ ముగియడం మాత్రమే కాకుండా పోలిం గ్, ఓట్ల లెక్కింపు కూడా పూర్తయ్యింది. ప్రభుత్వా లు సైతం కొలువుదీరి నెలన్నరకు పైగా కావస్తోంది. అయినప్పటికీ తా ము చేసిన పనికి కనీసం ఒక్క రూపాయి కూడా పారితోషకం ఇవ్వలేదని తహ సీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్, జూని యర్ అసిస్టెంట్లు నుంచి వీఆర్‌ఓ, వీఆర్‌ఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మే 13న పోలింగ్ పూర్త యినప్పటి నుంచి తమకు రావాల్సిన పారితోషకం కోసం అడుగుతున్నప్పటికీ బిల్లులు పెట్టాం, నిధు లు రావాల్సి ఉందని చెబు తూ కాలయాపన చేస్తు న్నారని రెవెన్యూ ఉద్యోగులు బయటకు చెప్పు కోలేక లోలోపల మదనపడుతున్నారు. ఇంతవరకు కనీసం పారితోషకాలు వస్తాయని ఆశలు ఉండేవని, మరో రెండు రోజుల్లో తహసీల్దార్ లకు బదిలీలు జరగనున్నాయని సమాచారం తెలియడంతో ఇక తమకు రావాల్సిన పారితోషకాలపై ఆశలు ఆవిరై పోతున్నాయని ఉద్యోగులు తీవ్ర మనోవేదనకు గురౌతున్నారు.

బీఎల్‌ఓలకు చేతి డబ్బులు తప్పలేదు....

ఎన్నికలకు ముందు నుంచి పోలింగ్ స్టేషన్ల గుర్తిం పు, ఓటర్లు నమోదు, తొలగింపుల విచారణ వంటి ఎన్నో విధులకు సంబంధించి బీఎల్‌ఓలుగా పని చేసిన వీఆర్‌ఓలకు రూపాయి కూడా ఇవ్వలేదు. సరికాదా మే 13న జరిగిన పోలింగ్‌కు సంబంధించి ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు రూ.8 వేలు బీఎల్‌ఓకు చెల్లించాలని జిల్లా కలెక్టర్ల నుంచి స్పష్టమైన ఉత్తర్వు లు ఉన్నాయని, అయిన ప్పటికీ ఒక్కో పోలింగ్ కేం ద్రానికి రూ.5 వేలు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది. మే 12న సాయంత్రం నుంచి మే 13న సాయంత్రం వరకు టీ, స్నాక్స్, టిఫిన్, భోజనం సౌకర్యాల కోసం రూ.5 వేలు, పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లు, టెంట్లు, విద్యుద్దీక రణ, తాగునీరు కోసం రూ.3 వేలు చెల్లించాలని ఉత్త ర్వుల్లో పేర్కొన్నట్లు అధికారులు చెబుతున్నారు. అం దు కు విరుద్ధంగా ఒక్కో బీఎల్‌ఓకు కేవలం రూ.5 వేలు మాత్రమే చెల్లించడంతో మూడు, నాలుగు పోలింగ్ కేంద్రాలు ఉన్న బీఎల్‌ఓలకు చేతి డబ్బులు పెట్టుకోవాల్సి వచ్చింది. ఇలా నియోజక వర్గంలో ఉన్న 257 పోలింగ్ కేంద్రాలకు గాను రూ.7.71 లక్షల వరకు బీఎల్‌ఓలకు చెల్లించాల్సి ఉంది.

బిల్లులు పెట్టాం... నిధులు రావాల్సి ఉంది.

ఎన్నికల విధులకు సంబంధించి బిల్లులు పెట్టాం ఇంకా నిధులు రావాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా చాలా జిల్లాల్లో ఇంకా నిధులు రావాల్సి ఉంది. బీఎల్‌ఓలకు పోలింగ్ కేంద్రాలకు సంబం ధించి రూ.5 వేలు ఇవ్వాలనే ఉంది. రూ.3 వేల కోసం ఎలాంటి ఆదేశాలు లేవు. ఎన్నికల విధులు, ఖర్చులకు సంబంధించి ఇంకా తమకు రావాలి స్న నిధుల కోసం బిల్లులు పంపించాం. నిధులు విడుదలవ్వగానే చెల్లింపులు చేపడతాం.

– ఎన్.ప్రసాద్, తహసీల్దార్, చీపురుపల్లి

పండ్లతోటల సాగును ప్రోత్సహించండి



ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న ఏపీడీ శారదాదేవి

కొత్తవలస: ఉపాధి హామీ పథకంలో భాగంగా మం డలంలో పండ్లతోటల సాగువిస్తీర్ణం పెంచేలా రైతు లను ప్రోత్సహించా లని ఉపాధి హామీ సిబ్బందికి ఆశాఖ ఏపీడీ ఎస్.శారదాదేవి సూచించారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, ఇంజినీర్ సహాయకులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పడ్లతోటల పెంపకం పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో 26.50 ఎకరాల్లో పండ్లతోటలు సాగుచేస్తున్నట్లు ఏపీఓ వై.జనార్దనరావు వివరించారు. ఏపీడీ స్పం దిస్తూ రైతులను చైతన్యం పరిచి సాగు విస్తీర్ణం పెం చాలని, ప్రస్తుతం వర్షాలు విరివిగా కురుస్తున్నం దున మొక్కలు నాటుకునేందుకు అనుకూల సమ యమని చెప్పారు. ఖరీఫ్ వరిసాగు అనంతరం వేత నదారులకు అడిగిన వెంటనే పనులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. మెట్ట భూముల్లో కంద కాలు తవ్వడం, ఫారమ్‌పాండ్ తదితర పనులకు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

నేడు గ్రామ సందర్శన

లక్కవరపుకోట/కొత్తవలస/దత్తిరాజేరు: లక్కవర పుకోట, కొత్తవలస, దత్తిరాజేరు మండలాల్లోని చం దులూరు, దేశపాత్రునిపాలెం, కన్నాం గ్రామాల్లో మండల అధికారులు గురువారం సందర్శించను న్నారని ఆయా మండలాల ఎంపీడీఓలు కె.రూపే ష్, రమణయ్య, చంద్రకుమారి బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామాల్లో పర్యటిం చి, అనంతరం గ్రామసభలు నిర్వహిస్తారని పేర్కొ న్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్య లు పరిష్కరిస్తార ని పేర్కొన్నారు.

కొండగంగుబూడిలో..

వేపాడ: కొండగంగుబూడి గ్రామ పంచాయతీలో మండల నోడల్ అధికారి లక్ష్మీనారాయణ నేతృత్వం లో గురువారం గ్రామసందర్శన నిర్వహించను న్నట్లు ఎంఈఓ బాల భాస్కరరావు బుధవారం తెలి పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మం డలస్థాయి అధికారులు గ్రామంలో పర్యటించి, సమ స్యలు తెలుసుకుని పరిష్కరిస్తారని పేర్కొన్నారు.

వరిలో యాజమాన్యపద్ధతులపై అవగాహన



విజినిగిరిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

జామి: వరిసాగులో యాజమాన్య పద్ధతులపై మం డలంలోని విజినిగిరి తదితర గ్రామాల రైతులకు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు ఎం.శ్రీనివాసరావు, పి.లక్ష్మణ్ బుధవారం అవగాహన కల్పించా రు. ఊభాలు వేసే విధానం ఎరువుల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాట్లు వేసిన 20 నుంచి 25 రోజుల లోపు పంటలో పూతిక కలుపు నివారణకు ఎకరానికి 250 ఎం.ఎల్ విప్‌సూ పర్ మందును, 8గ్రాముల ఆల్మిక్స్ మందును కలిపి పిచికారీ చేయాలని సూచించారు. జిల్లా వన రుల కేంద్రం (డీఆర్‌సీ) ఏడీఏ చంద్రశేఖర్, కొత్తవ లస సబ్ డివిజన్ ఏడీఏ ఎల్.విజయ, జామి ఏఓ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీ సర్వే



మరడాంలో సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

దత్తిరాజేరు: మండలంలోని మరడాం, చెరుకుపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో కొత్తవలస పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవంతి ఆధ్వర్యంలో బుధవారం లెప్ర సీ సర్వే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు లెప్రసీ(కుష్టు వ్యాధి)పై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించడంతో పాటు ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉన్నాయా అని పరిశీలించారు. స్పర్శ లేని మచ్చ లు ఉన్న 12 మంది వ్యక్తులను గుర్తించి అందులో ఒకరికి లెప్రసీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారిం చారు. వైద్య సిబ్బంది గిరిబాబు, శ్రీనివాసరావు, స్వాతి పాల్గొన్నారు.

గంబూషియా చేప పిల్లలతో దోమలకు చెక్



వేపాడ: వేపాడ చెరువులో గంబూషియా చేపపిల్లలను విడిచిపెడుతున్న సీహెచ్‌ఓ అంజనేయులు, వైద్యసిబ్బంది



గంట్యాడ: మదనాపురంలో సాగునీటి కాలువలో గం బూషియా చేప పిల్లలను వదులుతున్న వైద్య సిబ్బంది

వేపాడ: దోమల నివారణే లక్ష్యంగా స్థానిక పీహెచ్ సీ పరిధిలోని గ్రామాల చెరువుల్లో గంబూషియా చేపపిల్లలను విడిచిపెడుతున్నట్లు వైద్యాధికారి ధరణి తెలిపారు. మండలంలోని వేపాడ,వల్లం పూడి, ఆకులసీతంపేట, కుమ్మపల్లి, దబ్బిరాజు పేట, నీలకంఠరాజపురం గ్రామాల్లోని చెరువుల్లో సీహెచ్ఓ ఆంజనేయులు నేతృత్వంలో బుధవారం గంబూషియా చేపపిల్లలు విడిచిపెట్టారు. సీహెచ్ఓ ఆంజనేయులు మాట్లాడుతూ దోమల లార్వాను గంబూషియా చేప పిల్లలు తినేస్తాయని, ఫలితంగా దోమలను నివారించవచ్చని చెప్పారు.వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గంట్యాడ మండలంలో..

గంట్యాడ: గంబూషియా చేపపిల్లలతో మలేరియా వ్యాధికి చెక్ పెట్టవచ్చని పెదమజ్జిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పల్లవి అన్నారు.బోనంగి, మద నాపురం, వసాది గ్రామాల్లోని చెరువులు, సాగునీటి కాలువల్లో బుధవారం గంబూషియా చేప పిల్లలను బుధవారం వదిలారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గంబూషియా చేప పిల్లలు మలే రియా వ్యాధిని కలుగజేసే దోమల లార్వాలను తినే స్తాయని, దీని వల్ల దోమల వృద్ధి ఆగిపోతుందని తెలిపారు. డాక్టర్ కొట్యాడ సతీష్, ఎంపీహెచ్ఈఓ రాజు, హెల్త్ అసిస్టెంట్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

గజపతినగరం : దత్తిరాజేరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని అదృశ్యమైనట్టు గజప తినగరం పోలీసులకు ఆమె తండ్రి బుధవారం ఫిర్యాదు చేశారు. గజపతినగరంలోని ఓ ప్రైవేటు కళాశాలకు వెళ్లిన కుమార్తె తిరిగి ఇం టికి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ యు.మహేష్ తెలిపారు.

పురిటిపెంటలో వైద్య శిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్యసిబ్బంది

గజపతినగరం: మండలంలోని పురిటిపెంట గ్రామ సచివాలయం–2 పరిధిలోని వెల్‌నెస్ సెంటర్‌లో మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వ హించారు. శిబిరంలో 62మందికి వివిధ వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అంద జేశారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తలు పాటిం చాలని ప్రజలకు వైద్యాధికారి సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు.వైద్యారోగ్యశాఖ సిబ్బంది పాల్గొ న్నారు.

ధాన్యం కొనుగోళ్లపై విచారణ



ఏఓ, సీఎస్‌డీటీతో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జోషెఫ్

దత్తిరాజేరు: మండలంలో 2021–22 ,2022–23 రబీ, ఖరీఫ్ సీజన్లలో ధాన్యం కొను గోళ్లకు సంబంధించి ఉన్నతాధి కారుల ఆదే శాల మేరకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జోషెఫ్ బుధవారం విచారణ చేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ లో భాగంగా హమాలీ,రవాణా చార్జీలు రైతు లకు చెల్లింపు విషయంపై సీఎస్‌డీటీ ధనలక్ష్మి, ఏఓ అనురాధను ఆరా తీశారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తెలిపారు.

టోల్ ఫ్రీ నంబర్లను ఆశ్రయించాలి...



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ

విజయనగరం ఫోర్ట్: ఆపదలో ఉన్నప్పుడు చైల్డ్‌లైన్ 1098, 181, 100 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇచ్చి రక్షణ పొందాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి. అనురాధ సూచించారు. పట్ట ణంలోని శ్రీనివాస కళాశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలు జరిగినట్ల యితే 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు గాని పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను బాలి కలు తెలుసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ శ్రీనివాసరాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు నాగమణి, రూప, కుసుమ, తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత ప్రాముఖ్యత తెలుసుకోండి



గీతామందిరంలో మాట్లాడుతున్న స్వామీజీలు

చీపురుపల్లి: ప్రతి ఒక్కరూ శ్రీ మద్భగవద్గీత ప్రాము ఖ్యతను తప్పనిసరిగా తెలుసుకోవాలని హైద రాబాద్‌కు చెందిన సర్వ విద్యానంద భారతి, రాజవిద్యా నంద సరస్వతి సాములు స్పష్టం చేశారు. స్థానిక కొత్తగవిడి వీధిలోని గీతామందిరాన్ని బుధ వారం సందర్శించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ శ్రీమద్భగవద్గీత చదివితే ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చన్నారు. ప్రధానంగా మానవధర్మం కోసం చాలా స్పష్టంగా లిఖించబడిందన్నారు. తెల్ల దొరలు నుంచి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మగాంధీ గీతను ఆచరించడం ద్వారానే ఎన్నో సమస్యలకు పరిష్కారం తెలుసుకున్నట్లు చెప్పారు. గరివిడి జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, గీతాస త్సంగ్ సేవా సభ్యులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయండి



బ్యాంకు సిబ్బందితో మాట్లాడుతున్న ఏడీఏ మహరాజన్

గజపతినగరం రూరల్: మండలంలోని కౌలు రైతు లకు బ్యాంకులు పంట రుణాలు మంజూరు చేయా ల్సిందేనని వ్యవసాయశాఖ సహాయ సంచాలకు లు(ఏడీఏ) మహరాజన్ అన్నారు. మండలంలోని పి.ఎస్.ఆర్.పురంలోని యూనియన్ బ్యాంకును బుధవారం సందర్శించారు. ఈసంద ర్భంగా బ్యాం కు అధికారులతో కౌలురైతుల రుణాలపై చర్చిం చారు. బ్యాంకు మేనేజర్ నాగార్జున మాట్లాడుతూ అర్హులైన కౌలు రైతుల కు రుణాలు మంజూరు చేస్తా మని ఏడీఏ తెలిపారు. రెవెన్యూ శాఖ నుంచి రైతుల సీసీఆర్సీ జాబితా రాగానే రుణాల ప్రక్రియ ప్రారంభిస్తా మన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నేటితో అడ్మిషన్లకు గడువు పూర్తి



అనంతగిరిలో విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కేశవరావు

శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు గురువారంతో గడువు ముగుస్తోందని ప్రిన్సిపాల్ సీహెచ్.కేశవరావు తెలి పారు. గురు వారం ఆయన అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి అక్కడి ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులను కలిసి ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో జాయిన్ కావాలని కోరారు. కళాశాలలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, డిజిటల్ క్లాసులు, అన్ని ల్యాబ్‌లు, లైబ్రరీ వంటి సదుపాయాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు వస్తే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఉం దన్నారు. ప్రిన్సిపాల్ వెంట కళాశాల లెక్చరర్లు జి.ఈరన్న, షేక్ వలీఖాన్, పి.భాస్కరరావు ఉన్నారు.

గంజాయి రవాణా నియంత్రణే లక్ష్యంగా...



వేపాడ: సోంపురంలో వాహన తనిఖీలు చేస్తున్న వల్లంపూడి ఎస్ఐ రాజేష్, సిబ్బంది



గంట్యాడ: తామరపల్లి జంక్షన్‌లో వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ సురేంద్ర నాయుడు

వేపాడ/గంట్యాడ: గంజాయి రవాణా నియంత్రణే లక్ష్యంగా పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. వేపాడ మండలంలోని సోంపురం జంక్షన్ లో వల్లం పూడి ఎస్ఐ రాజేష్ నేతృత్వంలో, గం ట్యాడ మండలంలోని తామరపల్లి జంక్షన్‌లో ఎస్ఐ సురేంద్రనాయుడు ఆధ్వర్యంలో పోలీసులు బుధ వారం వాహన తనిఖీ లు చేశారు. ప్రతీ వాహనం తో పాటు ఆర్టీసీ బస్సుల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.అలాగే వాహన పత్రాలు, వాహన చోదకుల లైసెన్స్‌లు పరిశీలించారు. పత్రా లు సరిగాలేని వాహనాలపై కేసులు నమోదు చేశారు.

పనితీరు మార్చుకోకుంటే చర్యలు



పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ శ్రీధర్‌రాజా

దత్తిరాజేరు: మండలంలో చాలా మంది పం చాయతీ కార్యదర్శుల పనితీరు బాగోలేదని, తీరు మారకుంటే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ)శ్రీధర్‌రాజా హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పం చాయతీ కార్యదర్శులతో బుధవారం ఆయన సమా వేశం నిర్వహించారు. ఈసందర్భం గా మాట్లా డుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, తాగునీటి వనరుల క్లోరినేషన్ కార్యక్రమాల్లో చాలా మంది కార్యదర్శులు వెనుకబడి ఉన్నారని, పనితీరు మార్చుకోకుంటే ఉపేక్షించేది లేదని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లోనే ఉంటూ ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్య పను లు చేయించాలని, సురక్షి త తాగునీరు ప్రజలకు అందేలా చూడాలని సూచిం చారు. ఈఓపీఆర్డీ వాణిశ్రీ, మండల పర్యవేక్షకులు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాం మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు యూనిఫాం మెటీరియల్ అందజేస్తున్న గ్రామపెద్దలు ,ఉపాధ్యాయులు

లక్కవరపుకోట: మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఎట్టకేలకు యూనిఫాం మెటీరియల్ అందజేసిం ది. పాఠశాల లోని 350 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ రెండు జతలు చొప్పున యూనిఫాం మెటీరియల్‌ను గ్రామ పెద్దలు బుధవారం పంపిణీ చేశారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పాఠశాలల విద్యార్థులకు జగ నన్న విద్యాకానుక పేరిట వేసవి సెలవులు ముగిసిన తర్వాత పాఠశాలలు పునఃప్రారంభం రోజునే యూనిఫాం మెటీరియల్ అందజేసే వారు. పాఠశాలలు ప్రారంభమై సుమారు రెండు నెలలు కావస్తున్నా నేటికి పూర్తిస్థాయిలో విద్యార్థులకు యూనిఫాం మెటీరియల్, బ్యాగులు, షూష్, ఇతర విద్యాసామగ్రి అందించలేదు హెచ్‌ఎం పద్మావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొట్యాడ మహేష్, కొట్యాడ జగన్, టీడీపీ నాయకులు కొట్యాడ రాము తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి

విజయనగరం క్రైమ్: ద్విచక్ర వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని విజయనగరం రూరల్ ఎస్సై వాసుదేవరావు అన్నారు. బుధవారం స్థానిక వై జంక్షన్ వద్ద విద్యార్థులకు రోడ్డు ప్రమా దాలు, హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారి భద్రతా నియమాలు అందరూ పాటిం చాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ పోలీ సులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు ఉత్సవం



చందనోత్సవ ఊరేగింపులో పాల్గొన్న ముస్లిం సోదరులు

విజయనగరం టౌన్: పట్టణంలోని ఉల్లివీధిలో ఉన్న హజరత్ సయ్యద్ న్యాయత్‌షా వలీబాబా దర్గాలో ఉరుసు ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొండాడవీధి, డకినవీధి, కన్యకాపరమేశ్వరి ఆలయం మీదుగా ఊరేగింపు చేపట్టినట్లు పట్టణ ముస్లింల శాఖ ప్రతి నిధి షేక్ గౌస్‌బాషా తెలిపారు. దర్గాలో ప్రత్యేక పూజల అనంతరం అన్నసమారాధన నిర్వహిం చారు. కార్యక్రమంలో మేమాన్ మసీద్ కమిటీ ప్రతినిధులు ఎస్‌కే సిద్ధిక్, ఎం.డి.బహుదూర్, మహ్మద్, సలామ్ షేక్‌అన్వర్, ఎస్‌కే బాబా, అజీమ్, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.